# కిటకిటలాడిన మహేశ్వరం శివగంగ

## - ప్రత్యేక పూజలు చేసిన మంత్రి సబితాఇంద్రారెడ్డి



శివలింగానికి అభిషేకం చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి.

**మహేశ్వరం, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త) :**
మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు మహాశివరాత్రి పర్వదినం శనివారం నాడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని చారిత్రక శ్రీ శివగంగ రాజరాజేశ్వరాలయంలో వైభవంగా జరిగాయి. వేల సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం శివనామ స్మరణలతో మారుమ్రోగింది. మధ్యాహ్నం ఉప వాస దీక్షలు అనంతరం ఒక్కసారిగా జనం తరలివచ్చారు. ఆలయ పరిసర ప్రాంతాలు జనంతో కిక్కిరిసి పోయాయి. ఉమ్మరి రంగారెడ్డి, హైదరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి శ్రీ రాజరాజేశ్వర స్వామికి అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామికి మహిళా భక్తులు కుంకుమార్చనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేయగా, పోలీసులు శాంతి భద్రతలను పర్యావేక్షించారు.


**ప్రముఖుల ప్రత్యేక పూజలు**

చారిత్రకంగా ప్రసిద్ధి గాంచిన మహేశ్వరం శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... రాజరాజేశ్వరుని కృపతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్థిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఘుట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. మహేశ్వరం శివగంగ ఆలయంలో చేవేళ్ల ఎంపీ జి.రంజిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, అందెల శ్రీరాములు, చల్లా నర్సింహ్మారెడ్డి, చిగిరింత పారిజాత నర్సింహ్మారెడ్డి, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో ఎంపీపీ కె.రఘుమారెడ్డి, వైఎస్ ఎంపీపీ ఆర్.సునితా, గ్రామ సర్పంచి కె.ప్రియాంకరాజేష్, ఆలయ కమిటీ ఛైర్మన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





ఆలయంలో తరలి వచ్చిన భక్తులు. ఉపవాస దీక్షలు విరమిస్తున్న భక్తులు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## ఆగిఉన్న లారీని ఢీ కొట్టిన బైకు .. ఇద్దరు యువకులు మృతి

**పూడూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ;** ఆగిఉన్న లారీని బైక్ ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన హైద్రాబాద్..బీజాపూర్ జాతీయ రహదారిపై వికారాబాద్ జిల్లా పూడూరు మండలం అంగడి చిట్టంపల్లి గేట్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు, చెన్‌గోముల్ పోలీసుల కథనం ప్రకారం నారాయణపేట్ జిల్లా మద్దూరు మండలం నందిపాడ్ గ్రామానికి చెందిన ఎన్ శ్రీనివాస్ (23), సిద్దిపేట్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని పెద్ద చెంగోల్ గ్రామానికి చెందిన బాల్‌చంద్రం (24) అనే యుకులు ఇద్దరు మంచి మిత్రులు. వీరు హైద్రాబాద్‌లో ఒకేచోట పనిచేస్తున్నారు. అయితే శుక్రవారం రోజు వీరిద్దరు కలిసి శ్రీనివాస్ స్వంత గ్రామం నందిపాడ్‌కు వెళ్లారు. మరుసటి రోజు శనివారం తెల్లవారుజామున తిరిగి నందిపాడ్ నుండి హైద్రాబాద్‌కు ఇద్దరు కలిసి బైక్‌పై బయలు దేరారు. అయితే హైద్రాబాద్..బీజాపూర్ జాతీయ రహదారిపై వికారాబాద్ జిల్లా పూడూరు మండలం అంగడి చిట్టంపల్లి గేట్ సమీపంలో ఆగిఉన్న లారీని చీకటి మబ్బులో గమనించక వెనకాలనుండి బైక్ ఢీ కొట్టింది. దీంతో తలకు తీవ్రగాయాలైన శ్రీనివాస్, బాల్‌చంద్రంలు ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుల కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# హరహర మహదేవ శంభో శంకర



శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

- భక్తులతో కిటకిటలాడిన కీసరగుట్ట
- స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు
- కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, కలెక్టర్ అమోయ్‌కుమార్
- ఆన్‌లైన్ టిక్కెట్లు అందుబాటులోకి తేవడంతో హర్షం వ్యక్తం చేసిన భక్తులు

**కీసర, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:**
భక్తుల శివనామస్మణతో కీసరగుట్ట పరిసర ప్రాంతం మారుమోగింది. శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రామలింగేశ్వస్వామిని దర్శించుకున్న భక్తులు పునీతులయ్యారు. రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన శివ భక్తులతో కీసరగుట్ట క్షేత్రం కిటకిటలాడింది. తెల్లవారుఝాము 4 గంటల నుండి స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు రాత్రి వరకు సుమారు 1 లక్ష మంది క్యూ లైన్లలో బారులుతీరి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానంతరం భక్తులు కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, లక్ష్మీనృసింహ్మాస్వామి, నాగదేవత, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాలను దర్శించుకున్నారు. గుట్ట దిగువ భాగాన ఉన్న చలువ పందిళ్ల కింద భక్తులు సేదతీరారు. ఆలయానికి ఎదురుగా ఉన్న శివ లింగాలకు భక్తులు అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని గర్భాలయంలో మూలవిరాట్‌కి వేద పండితులు ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామి వారికి మహామండపంలో జాగరణ సందర్భంగా భక్తులు భజనలు చేశారు. కాగా ఈ సారి విఐపి పాసులు రద్దు చేసి భక్తులకు అందుబాటులో ఉండే విదంగా ఆన్‌లైన్ టిక్కెట్లు అధికారులు తేవడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేసి స్వామి వారిని త్వరగా దర్శించుకున్నారు.

**వైభవంగా స్వామివారి కళ్యాణం :**

కీసరగుట్ట శ్రీ భవానీ శివదుర్గా సమేత రామలింగేశ్వరస్వామి కళ్యాణం శుక్రవారం రాత్రి అశేషభక్త జనుల సమక్షంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణలతో శోభాయమానంగా జరిగింది. ఈ కాళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌ల దంపతులు హాజరు అయ్యారు, రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చరణలతో పాటు రంగు రంగు విద్యుత్ దీపాల అలంకరణలో రామలింగేశ్వరస్వామిని అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ తటాకం రమేష్‌శర్మ, ఈఓ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ నాయకపు మాధురి, మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి, ట్రస్టు బోర్డు సభ్యులు రాయి ల శ్రావణ్‌కుమార్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

**దర్శనం కోసం భక్తులకు తప్పని ఇక్కట్లు :**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కీసరగుట్ట రామలింగేశ్వరస్వామిని భక్తులు దర్శించుకోవడానికి భక్తులకు ఇక్కట్లు తప్పలేదు. ఉత్తరం వైపు ఉన్న మూడు అంతస్తుల గోపురం నుండి క్యూ లైన్‌లను ఏర్పాటు చేశారు. ఇది ఇలా ఉండగా ఉచిత దర్శనాలకు ఏర్పాటు చేసిన క్యూ లైన్‌లలో చలువ పందిళ్లు హుడా పార్కు ప్రధాన ద్వారం వరకే ఏర్పాటు చేసారు. మద్యాహ్నం 12 గంటల వరకే భక్తులు చలువ పందిళ్లను దాటి కీసర వాణి వరకు భక్తులు మండు టెండలోనే క్యూ లైన్‌లలో గంటల తరబడి నిలబడాల్సి వచ్చింది, ఉచిత దర్శనం భక్తుల విషయంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలం అయిందని భక్తులు ఆగ్రహం వ్యక్త చేశారు. కీసర గ్రామం నుండి కీసరగుట్ట వరకు నాలుగు లైన్ల రోడ్డు గత నాలుగు సంవత్సరాల నుండి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే సమీక్షా సమావేశాలకు మంత్రికి, అదికారులకు ఎన్నిసార్లు విన్నవించికున్న లాభం లేకుండా పోయింది. నాలుగు లైన్ల రోడ్డు వేయకపోవడంతో ఉన్న రోడ్లపై మద్యలో డివైడర్‌లను ఏర్పాటు చేశారు. కాగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో రావడంతో కారు వెనుక కారు రావడంతో అదుపు తప్పి ప్రమాదం జరిగింది. నాలుగు లైన్ల రోడ్డు వేయాలని భక్తులు డిమాండ్ చేశారు.

**స్వామి వారి సేవలో ప్రముఖులు :**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామిని సీఎం కేసీఆర్ కార్యదర్శి స్మిత సబర్వాల్, ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఫ్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, ఎంఎ ల్‌సి వాణిదేవి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్, కేంద్ర మంత్రి కిష న్‌రెడ్డి సతీమణి కావేరి, టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జడ్పి ఛైర్మన్ శరత్‌చంద్రా రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌రెడ్డి తదితరులు దర్శించుకున్నారు.



ఆంజనేయ స్వామి ముందు భక్తుల సందడి



సీఎం కార్యదర్శి స్మిత సబర్వాల్‌కి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న వేద పండితులు





శివలింగానికి ప్రత్యేక పూజలు

# దారి లేక దర్శనాలకు దూరం

## -వరదల్లో కొట్టుకుపోయిన సంగమేశ్వర ఆలయ రోడ్డు





**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
పురాతన ఆలయాలకు సరైన దారులు లేక భక్తులు నానా ఆగచాట్లు పడుతున్నారు. ఆలయాల అభివృద్ధి మరిచిన అధికారులు ఇక రోడ్ల గురించి ఏం పట్టించుకుంటారని భక్తులు మండిపడుతున్నారు. యాలాల మండలం విశ్వనాథ్ పూర్ వద్ద కాకరవేణి నది ఒడ్డుపై వెలసిన మొగుళ్ళ సంగమేశ్వర ఆలయానికి ఉన్న దారి ఆరు నెలల క్రితం వరదల్లో కొట్టుకుపోయింది. దాంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. సుమారు 200 ఏళ్ల చరిత్ర గల ఈ ఆలయ నిర్మాణానికి శెట్టి అమితానంద్ కృషి చేశారు. ఏటా కార్తీక పౌర్ణమికి జాతర, ఉత్సవాలు నిర్వహిస్తారు. శివరాత్రికి ప్రత్యేక పూజలు జరిపిస్తారు. ప్రతి ఏటా శివ దీక్ష మాలధరులు ఇక్కడే ఆశ్రమం కొనసాగిస్తారు. ఈ ఏడాది జులైలో కురిసిన భారీ వర్షాలకు కాకరవేణి నది పొంగి పోర్లింది. వరద పోటుకు ఆలయ దారి కొట్టుకుపోయింది. దాని వల్ల ఈసారి భక్తులు అసౌకర్యానికి గురైనారు. రోడ్డు మరమ్మతు చేయాలని భక్తులు చేసిన విన్నపాలు కాకరవేణిలో కలిసి పోయాయని మండిపడుతున్నారు.

# కీసరగుట్ట జాతరలో పోలీసుల కుటుంబాలన్నీ వివిఐపిలేనా ?

- -కీసరగుట్ట బ్రహ్మోత్సవాల్లో పోలీసుల ఓవరాక్షన్
- -ప్రోటోకాల్ వాహనంలో బంధువుల తరలింపు
- - సామాన్య భక్తులను ఇబ్బంది పెట్టిన పోలీసులు
- -పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన భక్తులు





100 వాహనంలో తమ కుటుంబ సభ్యులను తీసుకెలుతున్న పోలీసులు

**కీసర, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:**
కీసరగుట్ట బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారం నాడు మహాశివ రాత్రి జాతరలో పోలీసుల ఓవరాక్షన్ బట్టబయలు అయింది. వివరాల్లోకి వెళితే భక్తులకు సేవలు అందించాల్సి న పోలీసు యంత్రాంగం తమ ఉన్నతాధికారుల కుటుంబాలకు సేవలు చేసుకోవడానికే సమయాన్ని కేటాయించినట్లు తెలుస్తుంది. వివిఐపిలు వెళ్లే మార్గంలో పోలీసు ఉన్నతాధికారుల కుటుంబాల సభ్యులను 100 నంబరు వాహనంలో స్వామి వారి దర్శనం కోసం గుట్ట మీదికి తీసుకెళ్లటం దర్శనం అవ్వగానే తిరిగి పార్కింగ్ ప్రదేశంలో 100 నంబరు వాహనంలో తరలించడం పట్ల సామాన్య భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సారి పోలీసు యంత్రాంగం పోలీసు ఉన్నతాధికారుల కుటుంబాలకు సేవలు చేసుకోవడమే తప్ప సామాన్య భక్తులకు సేవలు చేయటం మరచిపోయారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# ఎన్నికల మాంత్రికుడు సిఎం కెసిఆర్

- -మళ్లీ మోసపురిత మాటలతో ముందుకు వస్తుండు
- -ఎన్నికలు సమీపిస్తేనే పాలమూరు, రంగారెడ్డిలు గుర్తుకువస్తాయా?
- -చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి సూటి ప్రశ్న





చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి

**చేవెళ్ళ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
ఎన్నికలు సమీపిస్తుండటంతో మరోమారు మోసం చేసేందుకు సిఎం కెసిఆర్ ప్రణాళికలను రయిస్తున్నారి, ఎన్నికల మాంత్రికుడిగా సిఎం కెసిఆర్ మళ్లీ ముందుకు వస్తున్నాడని చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండటంతోనే పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులు గుర్తుకు వస్తాయన్నారు. ఎన్నికల సమయంలో హామిలు ఇవ్వడం ఎన్నికలు ముగిసిన తరువాత హామిలను విస్మరించడం సిఎం కెసిఆర్‌కు వెన్నతో పెట్టిన విద్దన్నారు. పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు తాగు నీరు, సాగు నీరును అందిస్తామని గత రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో హామిలు ఇచ్చారని, హామిలు ఇచ్చి సుమారు 9 సంవత్సరాలు పూర్తియిన హామిలకు మాత్రం కార్యారూపం దాల్చలేదన్నారు. చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టు పోయి పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు వచ్చిందని, కాని ఇందులోను మోసం జరిగిందన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు సరైనది కాదని, హైకోర్టు తెలంగాణ ప్రభుత్వంకు 925 కోట్లు భారిగా జరిమానా విధించిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు రండారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాదని త్రాగునీరు ప్రాజెక్టని సుప్రిం కోర్టును అశ్రయించి ప్రజలను మరో మారు మోసం చేస్తున్నారన్నారు. మోసపూరిత మాటతో రైతులను, ప్రజలను మోసం చేసేందుకు ముందుకు వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వంకు తగిన బుద్ధి చెబుతారన్నారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు పతనం తప్పదని, మోస పూరిత మాటలు నమ్మె పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. అమలు కాని హామిలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. టిఆర్ఎస్ నాయకుల మోసం చేసేందుకు ముందుకు వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలోనే ప్రాజెక్టులు గుర్తుకు వస్తాయ సిఎం కెసిఆర్‌కని ప్రశ్నించారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ బిజెపి నాయకులు ప్రకాష్, మండల పార్టీ అద్యక్షుడు దేవర పాండు రంగారెడ్డి, కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, మండల ఉపాద్యక్షుడు కేశపల్లి వెంకట్‌రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, అశోక్, శేఖర్‌రెడ్డి, రంజీత్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఫ్లెక్సీల తొలగింపు



గౌడవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

## గ్రామ పంచాయతీ సిబ్బందిపైనే సర్పంచ్ ఆగ్రహం

**మేడ్చల్, ఫిబ్రవరి 18. ప్రభాతవార్త :**
శివరాత్రి పర్వదినం సందర్భంగా గౌడవెల్లిలో ఏర్పాటు చేసిన తన ఫ్లెక్సీలనే తొలగిస్తారా అని గ్రామ పంచాయతీ కార్యదర్శిపై, పంచాయతీ సిబ్బందిపై ఆ గ్రామ సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేసి దుర్భాషలాడినట్లు తెలిసింది. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో శివరాత్రి సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ ఆ గ్రామ గుడిబండ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేస్తున్న భక్తులకు స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశాడు. ఈ విషయంపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం వాటిని పంచాయతీ సిబ్బంది చేత తొలగిస్తున్న సందర్భంగా అక్కడికి చేరుకున్న సర్పంచ్ వాటిని తీయకుండా అడ్డుపడ్డాడు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సందర్భంగా ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో తొలగిస్తున్నామని కార్యదర్శి చెప్పారు. కాని సర్పంచ్ మాత్రం గ్రామ పంచాయతీలో పని చేస్తున్న స్బిబందే తన ఫ్లెక్సీలను తీసివేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుర్భాషలాడినట్లు తెలిసింది. గ్రామంలో ఇతర పార్టీల వారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తీసివేసిన అనంతరం తనవి తీయాలని అడ్డుచెప్పగా గ్రామ శివారులో రాజకీయ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సిబ్బంది తొలగించారు. ఈ సంఘటనలో ఇటు పంచాయతీ కార్యదర్శి ఆదేశాలతో అటు సర్పంచ్ అడ్డుకోవడంతో ఏమి చేయాలో తోచగా పంచాయతీ సిబ్బంది నలిగిపోయారు.

## ఓఆర్‌ఆర్‌పై కారు ఢీకొని కార్మికుడు మృతి

### -మరో ఇద్దరికి గాయాలు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** కారు ఢీకొని ఓ కార్మికుడు మృతిచెందగా మరో ఇద్దరికి గాయాలైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఔటర్‌రింగ్‌రోడ్డుపై మరమ్మత్తు పనులు చేయడానికి రాజస్థాన్‌కు చెందిన కూలీలు దిలిచంద్ ఘట్‌కేసర్ మండలం కొర్రెముల సమీపంలోని ఓఆర్‌ఆర్‌పైకి వచ్చారు. యంత్రంతో మరమ్మత్తు పనులు ముగించుకొని శనివారం సాయంత్రం 5:50 గంటలకు మూసీనది వంతెన దగ్గర ఉన్న రేలింగ్ వద్ద నిలబడి ఉండగా తారమతిపేట్ వైపు నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో కార్మికులు దులిచంద్ (47) తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. ఓఆర్‌ఆర్‌పై చల్లమల్లి శరత్ (20) తన స్నేహితులు వెంకటేశ్, నవీన్, దీరజ్, అజయ్‌లతో కలిసి స్విఫ్ట్ కారు (టిఎస్ 15ఈజడ్-4391)ను వేగంగా నడుపుతూ వస్తూ రోడ్డుపక్కన నిలబడ్డ దులిచంద్‌ను ఢీకొట్టగా అతను మృతిచెందాడని, కారులో ఉన్న వెంకటేశ్, దీరజ్‌లకు గాయాలయ్యాయని వారిని ఇసీఐఎల్‌లోని శ్రీకర ఆసుపత్రికి తరలించామని తెలిపారు. మృతుడు దులిచంద్ రాజస్థాన్ రాష్ట్రం దౌసా జిల్లా పీల్వ కాలన్ బ్రహ్మణకబాస్‌కు చెందినవాడని రోడ్డు పనులు చేయడానికి వచ్చి రోడ్డుప్రమాదంలో మృత్యువాతపడ్డారని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ పేర్కొన్నారు.



రుద్రారంలోని సంఘమేశ్వర ఆలయంలో కొలువైన శివలింగం

## వైభవంగా సోమేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**

నాలుగురోజుల పాటు చిన్నశంకరంపేట పట్టణంలోని సోమేశ్వర స్వామి దేవాలయం బ్రహోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమైయ్యాయి. మొదటి రోజు గణపతి పూజ, రుద్రాభిషేకం, కుంకుమార్చణ వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ అభివృద్ధి కమీటి సభ్యులు తెలి పారు. ఈ ఉత్సవాల్లో పట్టణ సర్పంచ్ రాజిరెడ్డి పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తుల కు సకల సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలి పారు. గజగట్లపల్లి, చందాపూర్, జంగరాయి, కోండాపూ ర్, మల్లుపల్లి, గవ్వలపల్లి, కామారం తదితర గ్రామల నుండి భక్తులు స్వామి వారిని దర్శించుకోని ఉపవాసాన్ని విడి చారు. అలాగే మండల పరిధి రుద్రారం గ్రామంలోని సంఘమేశ్వర స్వామి ఆలయంలో శివుడికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జీవన్, రుద్రారం సర్పంచ్ మంచాల లక్ష్మణ్, ఆలయ అభివృద్ధి కమీటి సభ్యులు, పాలక వర్గం సభ్యులు, వివిధ గ్రామాల భక్తు లు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## పలు పరికరాలు అందజేసిన మహేష్‌గుప్త



ల్యాప్‌టాప్ అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునితారెడ్డి, మహేష్‌గుప్త

**శివ్వంపేట, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:**

శివ్వంపేట మండలంలోనే ప్రజల బాంధవుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న మండల జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త శనివారం పలువురికి వివిధ రకాల పరికరాలు బహుకరించారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడైన విద్యావంతుడు నాగరాజు గౌడ్‌కు ల్యాప్‌టాప్‌ను బహుకరించారు. శివ్వంపేటకు చెందిన క్రీడాకారులకు క్రికెట్, వాలీబాల్ కిట్లను అందజేశారు. ప్రతి ఇంటికి వాటర్ బబుల్లను కూడా పంపిణీ చేశారు. మహిళా సంఘం సభ్యులు కుట్టు మిషన్లు కూడా బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన బాధిత కుటుంబాలకు5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ పంచాయితీ పరిధిలోని 5వ వార్డులో మంచినీటి బోరును వేయించడం జరిగింది. మండల కేంద్రమైన శివ్వంపేటలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ యువ నాయకులు ప్రణీత్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన 10 సైకిళ్లను గోమారం గ్రామంలో విద్యార్థినిలకు అందజేయడం జరిగింది. ఇటువంటి మ హోన్నత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మహేష్‌గుప్తకు కృతజ్ఞతలు తెలిపారు.

## బగళాముఖి శక్తిపీఠంలో మహేష్‌గుప్త ప్రత్యేక పూజలు



బగళాముఖి శక్తిపీఠంలో పూజలు నిర్వహిస్తున్న మహేష్‌గుప్త

**శివ్వంపేట, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:**

ప్రముఖ సంఘ సేవకులు, ప్రజల ఆరాధ్య దైవంగా పేరు సంపాదిం చుకున్న శివ్వంపేట మండల జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త తన జన్మదినం సందర్భంగా తన కుటుంబ సభ్యులతో కలిసి అత్యంత శక్తిపీఠంగా పేరుగాంచిన ఈ ప్రాతంలో నెలకొల్పిన శ్రీ బగళాముఖి శక్తిపీ ఠంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు శక్తిపీ ఠం ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు మహేష్‌గుప్తకు ఘన స్వాగతం పలికారు, ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ ప్రతిష్టింపబడ్డ ఈ శక్తిపీఠంలో అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని మహేష్‌గుప్త మీడియాతో మాట్లాడుతూ అన్నారు. అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరికీ ఉండాలని వేడుకున్నట్లు చెప్పారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన వెంకటేశ్వరశర్మ మహేష్ గుప్తను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చాకరిమెట్ల దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, పబ్బా రమేష్ స్వరూప దంపతులు, నాయకులు వంజరి కొండల్, ఖదీర్, గౌరీశంకర్, ముద్దగళ్లరాజు, భాసంపల్లి కృష్ణాగౌడ్, గౌరీశంకర్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వాలి

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**

ప్రజల కోసం నిరంతరం పాటుపడే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు కంచరి బ్రహ్మం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడంలో కీలకంగా పనిచేసే జర్నలిస్టులకు ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా న్యాయం చేయలేదని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. అందోల్ నియోజకవర్గంలోని టేక్మాల్, అల్లాదుర్గం, వట్‌పల్లి, రేగోడ్, పుల్కల్, మునిపల్లి, అందోల్ మండలాల జర్నలి స్టులకు ప్రభుత్వ ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వక పోవడం విచారనకం అన్నారు. జర్నలిస్టు కోటాలో ఎమ్మెల్యేగా ఎన్నికై జర్నలిస్టులకు నాలుగేళ్లుగా ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించడంపోవడం ఆయన పనితీరుకు నిదర్శనమన్నారు. ఇటీవల అందోల్ మండలంలోని కొందరు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి అక్రిడేషన్ కలిగిఉండి ఎన్నో ఏళ్ళుగా జర్నలిస్టుగా పని చేస్తున్న కొందరికి కక్ష సాధింపుగా ఇండ్లస్థలాలు ఇవ్వకపోవడం ఏమిటని బ్రహ్మం ప్రశ్నించాడు. మెదక్ మహిళా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నియోజకవర్గంలో జర్నలిస్టుల సమస్యలను గుర్తించి వందకు పైగా డబుల్ బెడ్ రూమ్‌లు ఇచ్చి జర్నలిస్టులకు న్యాయం చేసిందని, జర్నలిస్టు పక్షాన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మెదక్ ఉమ్మడి జిల్లాలోని జహీరాబాద్, మెదక్‌లో జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించిన ఎమ్మెల్యేలను చూసైనా ఈ ప్రాంత జర్నలిస్టులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. నాలుగేళ్లుగా కాల యాపన చేసి మొక్కబడిగా కక్ష సాధింపుతో సీనియర్‌లైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం అన్యాయం అని, ఏ నియోజకవర్గంలో లేని రాజకీయం అందోల్‌లో ఎందుకని, ఇప్పటికైన అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలని ఆయన కోరారు. లేని పక్షంలో జర్నలిస్టుల తరుపున పోరాటాలకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజాప్రతినిధులకు పదువులు, పార్టీలు శాశ్వతం కాదని ప్రతి జర్నలిస్టులకు న్యాయం చేయాలని అందోల్ ఎమ్మెల్యేను బ్రహ్మం కోరారు.

# జగ్గంగూడలో ఘనంగా శివతాండవ మహోత్సవం

**-సుమారు 126మంది విద్యార్థులు శివ,పార్వతి,గణేశ్‌ల వేషదారణలు,ర్యాలీ**

**-అందరిని ఆకట్టుకున్న వైనం**



జగ్గంగూడలోని జీనియస్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థుల శివతాండవ మహోత్సవం జరిగిన దృశ్యం



శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో నుంచి శివపార్వతులతో ర్యాలీగ మంగళహరతులతో విచ్చేస్తున్న దృశ్యం



శివతాండవ మహోత్సవంలో వేషదారణలో విద్యార్థుల దృశ్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

మహాశివరాత్రి పండుగ పర్వదినం సందర్భంగ విద్యార్థుల శివతాండవ మహోత్సవ కార్యక్రమం ఘనంగ జరిగింది. మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలోని జీనియస్ గ్రామర్ హైస్కూల్‌లో విద్యార్థుల శివతాండవ మహోత్సవ కార్యక్రమం శుక్రవారం రాత్రి ఘనంగ జరిగింది. అయితే జగ్గంగూడ జీనియస్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులతో 126మంది శివుళ్లతో శివతాండవ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి నేషనల్ అండ్ ఇంటర్‌నేషనల్ రికార్డు హెల్డర్ బుక్ వారి రికార్డు బ్రేక్ చేశారు. జీనియస్ గ్రామర్ హైస్కూల్ కరస్పాండెంట్ జె.కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ జె.కల్పనారెడ్డిలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో సాంప్రదాయాన్ని, దైవభక్తిని పెంపొందించటానికి విద్యార్థులతో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని శివతాండవ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందని వారు అన్నారు. విద్యార్థులు శివపార్వతుల, వినాయకుల వేషదారణలతో జగ్గంగూడలోని శ్రీకన్యకాపరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించి దర్శించుకుని ర్యాలీని స్కూల్ వరకు నిర్వహించారు. విద్యార్థులు చేసిన శివపార్వతుల, వినాయకుల నృత్యాలు,వేషదారణలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల వేషదారణలు అందరిని భక్తి పారవశ్యంలో నింపాయి. విచ్చేసిన అథితులు విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు. విద్యారంగంలో మంచి ప్రతిభను చాటాలని పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు,నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హారికమురళీగౌడ్, జగ్గంగూడ సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపసర్పంచు బుద్ది శ్రీనివాస్, పలువురు వార్డుసభ్యులు, మాజీ ఎంపిటిసి ఇర్రి రవీందర్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు వంగ లక్ష్మారెడ్డి, పిఎస్ఎ జిల్లా అధ్యక్షులు కె.రామేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి ఎన్.శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జి.హన్మంత్‌రెడ్డి, అదే విధంగ సిద్దాంతి వి.రామకృష్ణమూర్తి, నాయకులు తీన్మార్ మల్లన్న, బిజెపి రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్‌రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, పలువురు వార్డుసభ్యులు, కోఆప్షన్‌సభ్యులు, నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ శివతాండవ మహో త్సవ కార్యక్రమానికి అందరు విచ్చేసి విజయవంతం చేసిన అందరికి స్కూల్ కరస్పాండెంట్ జె.కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ జె.కల్పనారెడ్డిలు దన్యవాదాలు తెలియజేశారు.

# ఘట్‌కేసర్‌లో వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

**-భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు**

**-నేడు ఎదులాబాద్‌లో అన్నదానం**

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**

మహాశివరాత్రి వేడుకలు ఘట్‌కేసర్ మండలంలో వైభవంగా జరిగాయి. శనివారం ఉదయం నుంచే శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివరాత్రి సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఆలయకమిటీలు భక్తులకు తగిన ఏర్పాట్లు చేశాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని ఘట్‌కేసర్ మున్సిపల్, మండల ప్రజలు భక్తిశద్దలతో జరుపుకున్నారు. మండలంలోని పలు శివాలయాలను విద్యుత్‌దీపాలతో అలంకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు శివాలయాలకు భక్తులు పోటెత్తారు. పలు దేవాలయాల్లో భక్తులు సాయంత్రం దైవదర్శనం చేసుకొని ఉపవాసదీక్షలను విరమించారు. ఘట్‌కేసర్‌లోని హరిహర భవానిక్షేత్రం, లింగాలకుంటలోని స్వయంభూ శ్రీనాగలింగేశ్వరస్వామి, శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ ప్రసన్నవీరా ంజనేయ-మల్లికార్జునస్వామి, ఎన్ఎఫ్‌సినగర్‌లోని శ్రీ రాజరాజేశ్వరీ సమేతవిశ్వేశ్వరగిరి క్షేత్రం, ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంమమల్లికార్జునస్వామి దేవస్థానం, శివాలయం, కొండాపూర్‌లోని శివాలయం, వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ శివాలయం తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో శివరాత్రి సందర్భంగా అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. శివారెడ్డిగూడలోని ప్రసన్న వీరాంజనేయమల్లికార్జునస్వామి ఆలయంలో అర్ధరాత్రి 12 గ ంటలకు లింగోద్భవకాల రుద్రాభిషేకం చేశారు. ఎన్ఎఫ్‌సీనగర్‌లోని విశ్వేగిరిక్షేత్రంలో ఉదయం నుంచి రాత్రి వరకు రుద్రాభిషేకాలు, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, రాత్రి మహాన్యాసపూర్వక ఏకదశ రుద్రాభిషేకం జరిపారు. ఎదులాబాద్‌లోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో భక్తులు దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ధర్మకర్తలు తెలిపారు. కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి దర్శనానికి మండలం నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివెళ్లారు. హనుమకొండ జిల్లా ఐనవోలు, సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో శ్రీమల్లికార్జునస్వామి దర్శనం కోసం భక్తులు వెళ్లారు. ఘట్‌కేసర్ ఎంపిపి వై.సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.పావనిజంగయ్యయాదవ్, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కె.అంజిరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కౌన్సిలర్లు, నాయకులు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు శివారాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.



ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని శ్రీప్రసన్నవీరాంజనేయ-మల్లికార్జునస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

# అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి కల్యాణం

**తలకొండపల్లి ఫిబ్రవరి18,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామపంచాయతీలోని మల్లప్ప గుట్టప్ప వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు అంగరంగ వైభవంగా పాండురంగారెడ్డి ప్రియాంక నల్లపూరం శ్రీనివాస్ రెడ్డి వందన,భాస్కర్ రెడ్డి స్వప్న ,ఏమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గౌరీ దంపతులచే కళ్యాణాన్ని జరిపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కల్వకుర్తి జైపాల్ యాదవ్ ,మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడినడ నారాయణ రెడ్డి ,తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,శ్రీశైలం గౌడ్,మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లపురం శ్రీనివాస్ రెడ్డి గ్రామ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి ,సిఐ ఉపేందర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు నిర్వహించారు.ఏమి రెడ్డి పాండురంగారెడ్డి అన్నదానం చేశారు.తలకొండపల్లి ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మేకం పాండేయా,ఆలయ అధ్యక్షురాలు కౌసల్య పాలక మండలి సభ్యులు పెంటారెడ్డి,మల్లారెడ్డి,ఎంపిటిసి వందన,సరిత గణేష్ గుప్తా,ఏఎంసి డైరెక్టర్ రమేష్ నాయక్,పాండు నాయక్,రంగారెడ్డి బుచ్చిరెడ్డి,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బాణావతి రాములు నాయక్,రేణురెడ్డి,కుమ్మరి శంకర్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు ,తదితరులు పాల్గొన్నారు.



కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆధిపత్యాన్ని, మూఢత్వాన్ని ప్రతిఘటించడమే**

# భాగ్యరెడ్డి వర్మకు నివాళి



సంగారెడ్డిలో భాగ్యరెడ్డి వర్మ వర్ధంతిని నిర్వహిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**

అన్ని రకాల ఆధిపత్యాలను, మనువాదాన్ని ప్రతిఘటించడం ద్వారా మహనీయుల లక్ష్యాలు సాధించుకోవాలని సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ చూపిన మూఢనమ్మకాలను పారద్రోలే కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లాలని స్వేచ్ఛ జేఏసి రాష్ట్ర నాయకులు వై అశోక్ కుమార్, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్యం, టిజీవో జిల్లా అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల రామచందర్, టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సాయిలు, ప్రజా సంఘాల నాయకులు సిహెచ్ రాములు, మార్పు కళా మండలి వ్యవస్థాపకులు ఎన్ఆర్ ప్రశాంతి, టిజేఎస్ నాయకురాలు లక్ష్మి, సంజీవయ్య, సంగమేశ్వర్, న్యాయవాదులు రామారావు, దర్శన్‌లు పాల్గొన్నారు. శనివారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కన మహనీయుల విగ్రహాల వద్ద సంఘసంస్కర్త, అట్టడుగు వర్గాలకు చదువు కోసం మూడ విశ్వాసాలు వంటి దురాచారాలను వ్యతిరేకంగా పెద్దఎత్తున కృషి చేసిన భాగ్యరెడ్డి వర్మ వర్థంతి సందర్భంగా భాగ్యోదయం పేరుతో 10వ తరగతి టెక్స్ట్ బుక్‌లోని భాగ్యరెడ్డి వర్మ జీవిత పాఠం బహిరంగ బోధన కార్యక్రామాన్ని స్వేచ్ఛ జేఏసి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ పాఠ్యాంశాన్ని తెలుగు టీచర్ చంద్రమోహన్ బోధించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కోటరిగి దళిత టీచర్ మల్లికార్జున్‌పై పెట్టిన కేసుల్లో ఈ పాఠం బోధించారనేది కూడా ఒక కారణమన్నారు. అందుకు ఈ రోజు రాష్ట్రమంతటా ఈ పాఠం బహిరంగ బోధన జరుపుతున్నట్లు వారు తెలిపారు. రాజ్యాంగం ఆర్టికల్ 51 ప్రకారం భారతీయ పౌరులందరు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలన్నారు. అభ్యుదయ శక్తులు ఐక్యంగా మనుస్మృతి భావాలనను తుదముట్టించి రాజ్యాంగాన్ని ఈ దుండగుల నుండి రక్షించాలన్నారు. వేదాలలో లేని దళితులను మనువాదులు శృష్టించి ఆది హిందువులను అంటరాని వారీగా మార్చారని, చదువులేని వారీగా చేసి దాసులుగా చేశారని, విజ్ఞానం తోనే వారి ఆటలను ఎదుర్కోవాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, బాంసెఫ్ జిల్లా అధ్యక్షులు కెంపుల రాజు, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు బస్వరాజ్, పవన్, శివకుమార్, ప్రవీణ్, దాస్, లక్ష్మయ్య, మాణయ్య, భాస్కర్, అంజయ్య, సాయి తేజ, వెంకట్రాజయ్య, జగన్నాథం, నాసర్పటేట్, పుండరీకం, విష్ణువర్ధన్, బుచ్చయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## సేవా సంకల్పం గల గొప్ప వ్యక్తి మహేష్‌గుప్త

**- ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి**

**శివ్వంపేట, ఫినరబవరి18 ప్రభాతవార్త:**

నేటి సమాజంలో నిరుపేదలకు నిత్యం సేవలు అందిస్తున్న సేవా సంకల్పం గల వ్యక్తిగా శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త పేరు సంపా దించుకుంటున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహి ళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు అన్నారు. శనివారం శివ్వం పేటలో నిర్వహించిన జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త జన్మదిన వేడుకల కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మదన్‌రెడ్డి, సునితారెడ్డిలు మాట్లాడుతూ మండలంలోని ఏ గ్రామంలో చూసినా మహేష్‌గుప్త చేస్తున్న సేవా కార్యక్రమాలే కనిపిస్తున్నాయన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, కౌన్సి లర్ అశోక్‌గౌడ్, పంబాల భిక్షపతి, శివకు మార్, సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మా వెంకటేష్, టీఆర్ ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుదీ.ర్‌రెడ్డి, నాయకులు పిట్ల సత్యనారాయణ, పోతుగంటి రంగారెడ్డి, బేడి రాజుకుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబీబ్‌ఖాన్, సీనియర్ నా యకులు పబ్బా రమేష్‌గుప్త, పైడి శ్రీధర్‌గుప్త, సేవారత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్, వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివా స్‌గౌడ్, యువత అధ్యక్షులు పవన్‌కుమార్ గుప్త, వంజరి కొండల్, ఖదీర్, షేక్ అలీ, అశోక్, లక్ష్మీనర్సయ్య, ముద్దగళ్ల రాజు, గౌరీశంకర్ ఉన్నారు.

## రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న అద్దంకి దయాకర్

**-ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి : ముప్పు శ్రీనివాస్ రెడ్డి**



**నాగారం ఫిబ్రవరి18,ప్రభాతవార్త :**

కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామిని టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్,నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డిలు దర్శించుకున్నారు.శనివారం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలకు హాజరై రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారికి పూజలు చేశారు.అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మంచాల జ్యోతిప్రవీణ్,గొంగుల సరిత వెంకటేష్,లక్ష్మణ్ శర్మ,పంగ సంతోష్,దాసరి రాంరెడ్డి,జూపల్లి రవీందర్,భాస్కర్ నాయుడు,హరివర్ధన్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి పర్వదీన వేడుకలు



అవుశాపూర్‌లోని శ్రీ ఉమామహేశ్వరాలయంలో స్వామి వారిని దర్శించుకుని పూజలు చేస్తున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి దంపతులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**

మహా శివరాత్రి పర్వదీనాన్ని పురస్కారించుకుని భక్తులు శనివారం శివాలయాలను దర్శించి పూజలు చేశారు. పోచారంలోని శ్రీ సర్వమంగళ సమేత స్ఫటిక లింగేశ్వరాలయానికి భక్తులు ఉదయం నుండే పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. నారపల్లిలోని శివాలయం, ఘట్‌కేసర్ మండలంలోని అవుశాపూర్‌లోని శ్రీ ఉమామహేశ్వర ఆలయం, అంకుశాపూర్‌లోని శ్రీ స్ఫటిక లింగేశ్వరాలయం, ప్రతాప సింగారంలోని శ్రీ చంద్రమౌళీశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా ఆలయ నిర్వహకులు స్వామి వారికి కల్యాణోత్సవ వేడుకలు ఘనంగా జరిపించారు. అవుశాపూర్‌లోని శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో దేవాలయ కమిటీ చైర్మన్ పన్నాల మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి దంపతులు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు డొంకెని బిక్షపతి గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్‌లు స్వామి వారి హోమం, కల్యాణ పూజల్లో పాల్గొని పూజలు చేశారు. పోచారం శ్రీ స్ఫటిక లింగేశ్వరాలయంలో మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు కౌన్సిలర్లు బి. హరిప్రసాద్‌రావు, మమతరాణి, సామల శ్రీలతరెడ్డి, ఎ. శైలజ తదితరులు స్వామివారికి దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ నిర్వహకులు మాజీ ఎంపీటీసీ చెర్కు బద్రీనారాయణ గౌడ్ భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా వసతులు కల్పించినట్లు తెలిపారు. మండలంతో పాటు పోచారం మున్సిపల్‌లోని శివాలయాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి

**కీసర, ఫిబ్రవరి18, ప్రభాతవార్తః**

విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి ఎదగాలని జూబ్లీహిల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ క్రిష్ణదేవ్ రావ్ అన్నారు.మండలంలోని రాంపల్లిలోని జూబ్లీహిల్స్ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం రాత్రి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించే వనరుగా ఉండాలని విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న అంశాన్ని ఎంచుకుని దానిలో ప్రగతిని సాధిస్తాడని తెలిపారు.చదువు అనేది మనకు సమాజంలో అన్ని విదాలుగా తోడ్పడుతుందని తెలియజేశారు.పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ పాఠశాల 2016లో ప్రారంభమైందని పాఠశాలలో క్యాంటీన్, ఆర్గానిక్ ఫామ్,,సీసీ టివి,విశాలమైన క్రీడా ప్రాంగణం,మినరల్ వాటర్ సదుపాయాలు ఉన్నాయని అందుకే అనతి కాలంలో పాఠశాలకు లభించిన పురస్కారాలను,పాఠశాల సాధించిన ఘనతను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ రాంపల్లి చైర్మన్ హరిశ్చంద్రప్రసాద్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల విద్యాభివృద్ధికి తమ పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నందుకు అభినందిస్తూ ప్రతి తరగతి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వికాసాభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో పేరెంట్ డే వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అందులో భాగంగా శివతాండవం,వివిధ రకాల నృత్యాలు అహుతులను కనువిందు చేశాయి.శివకామ దేవుల హింది నాటిక,టామ్ సాయర్,ఆంగ్ల నాటిక,పరమానందయ్య శిష్యులు తెలుగు నాటిక ప్రేక్షకులను ఎంతగానో అలరించి సమ్మోహనం చేశాయి.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన క్షీరసాగర మధనం తెలుగు నాటిక ఈ వార్షికోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.వివిధ కార్యక్రమాల మధ్య గల విరామ సమయంలో చిన్న పిల్లల ముద్దు ముద్దు మాటలు,శ్లోకాలు,ఏకపాత్రాభినయాలు ప్రేక్షకులకు నయన శ్రోత్రానందాలు కలిగించి ఆనంద డోలికల్లో ముంచెత్తాయి.సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు,విద్యార్థులు,ఉపాధ్యయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జూబ్లీ హిల్స్ స్కూల్ వార్షికోత్సవంలో క్షీరసాగరం చేస్తున్న విద్యార్థులు

